1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | జూన్ 26. 2024 | www.navatelangana.com

ఎస్పీని కలిసిన కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు

నవతెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.జానకిని మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షులు పి.రవి నాయక్, మహబూబ్నగర్ సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ మోహన్ లాల్ నాయక్, గద్వాల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శివనాయక్, హరి నాయక్, జాను నాయక్, భజన్ నాయక్, మల్లేష్ నాయక్, రమేష్ నాయక్, అంగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను వేధించడంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనరుద్ రెడ్డి ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఏమాజీపూర్ గ్రామానికి చెందిన ఓ భూమి వివాదం కేసులో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు రావటంతో తాసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

మొలక నేల చూపు...
రైతుచూపు ఆకాశం వైపు

- వర్షం లేక పోవడంతో వాడిపోతున్న పంటలు
- ఇప్పటికీ 30 శాతం పంటలే సాగు
- సాగైన పంటలు వర్షం లేక ఎండిపోతున్న వైనం
- కాల్వలలో నీరు లేక పంట చేలకు నీటి కరువు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 80శాతం పంటలను వర్షం ఆధారంగానే సాగు చేస్తారు. ఓరి మినహా పత్తి మక్కా వేరుశనగ వంటి పంటలు ఆరుతడి పంటలుగా ఎక్కువగా సాగు చేస్తారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈశాన్య రుతు పవనాలు ప్రారంభంలో వచ్చి ఇప్పుడు కనుమరుగయ్యాయి. సాధారణ వర్షపాతానికి పత్తి మక్కా ఒంటి పంటలను సాగు చేశారు. మొదటినుండి ఆశించిన స్థాయిలో వర్షాలు లేక 70 శాతం పంట పొలాలు పడావు లోనే ఉన్నాయి. మహబూబ్ నగర్ లో సాధారణ సాగు 3,35,883 ఎకరాలు సాగు కావలసి ఉండగా ఇప్పటివరకు 51424 ఎకరాలలో మాత్రమే వివిధ రకాల పంటలు సాగు చేశారు. నారాయణపేటలో 429082 ఎకరాల్లో పంటలు సాగుకావలసి ఉండగా 178066 ఎకరాలలో పంటలు సాగయ్యాయి. నాగర్‌కర్నూల్‌లో 528279 ఎకరాలకు గాను 106872 ఎకరాలు వనపర్తిలో 241726 ఎకరాలకు గాను 44869 ఎకరాలు మాత్రమే సాగింది. విత్తనం వేయడానికి ఇంకా సమయం మించి పోలేదని అధికారులు చెబుతున్నప్పటికీ రోహిణి మృగశిర దాటితే దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యమైన కొద్ది వర్షాధార పంటలకు నీటి సమస్య వస్తుందని వారు అంటున్నారు. 2022 23 ఖరీఫ్లో ఇప్పటికే కృష్ణ తుంగభద్రలు పొంగిపర్లేవి. ఈ ఏడాది వరదలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. శ్రీశైలానికి బొట్టు శుక్క రాలేదు. ముఖ్యంగా జూరాల నిండుకొచ్చిన పై నుండి వరద తగ్గడంతో నీటిని వదిలే అవకాశాలు కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వరి పంటకు సైతం సమయం దాటిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరదలు వచ్చి రిజర్వాయర్లు నిండితే తప్ప వరికి రైతులు సిద్ధం కారు.

సాగునీటి కోసం రైతుల తిప్పలు

సాగునీటికోసం రైతుల తిప్పలు తప్పేలా లేవు. ఈ ఏడాది వర్షాలు లేక భూగర్భ జలాలు 25 మీటర్ల లోతుకు పడిపోయాయి. బోరు బావులు తవ్విన నీళ్ల పడవు. ఇదివరకే వేసిన బోర్ బావులు డ్రై అయ్యాయి. లోతట్టు ప్రాంతంలో ఉన్న బోరు బావుల నుండి కొంత మంది రైతులు పత్తి పంటలకు సాగునీరు. సాగునీరు అందించడానికి రైతుల దగ్గర స్పింక్లర్ పైపులు లేవు. గత ఆరు సంవత్సరాలుగా డ్రిప్పు సింక్లార్ ఇరిగేషన్ పై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితుల్లో సాగునీటిని మళ్లించడానికి సంబంధించిన మెటీరియల్ అందివాలని రైతులు రైతు సంఘాలు కోరుతున్నాయి.

రోహిణి కార్తీ ప్రారంభంలోనే వర్షాలు కురిస్తే ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని రైతులు సంతోషపడ్డారు. పూర్తిస్థాయిలో వర్షం లేకపోవడంతో ఇప్పటికీ 30 శాతం భూముల్లోనే పత్తి మక్కా వంటి పంటలు సాగు చేశారు. ప్రారంభంలోనే కురిసిన వర్షాలకు ఉమ్మడి జిల్లాలో పత్తి మక్కా పంటలను రైతులు సాగు చేశారు. మేఘాలు మొహం చాటేసాయి. ఇటు కాలువల్లో నీరు లేక అటు వర్షం రాక వేసిన పంటలు మొలక దశలోనే ఎండిపోతున్నాయి. ఎండిన మొలకలు నెల వైపు చూస్తుంటే. రైతులు మాత్రం వర్షం కోసం ఆకాశం వైపు నిరీక్షణ గా చూస్తున్నారు.

అదును దాటిపోలేదు రైతులు అధైర్య పడొద్దు

ఖరీఫ్ సాగుకు ఇంకా సమయం ఉంది. వర్షాలు మరో రెండు రోజుల్లో వస్తాయి. రైతులు ఓపిక పడితే మంచి అవకాశాలు వస్తాయి. పత్తి కంది మొక్క పంటలను అదును చూసి విత్తుకోవాలి. ఎగువ ప్రాంతాన వర్షాలు కురిస్తే కృష్ణ తుంగభద్రలు వస్తాయి. తద్వారా ప్రాజెక్టుల రిజర్వాయర్లు నుండి పంట పొలాలకు సాగునీరు అందుతుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

వెంకటేశ్వర్లు ,జెడీఎ నాగర్ కర్నూల్

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- పోషకాహారం లోపంతో బాధపడకుండా చూడాలి..
- మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలని మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణ సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఆమె మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం వాకాటి కరుణ మాట్లాడుతూ చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడకుండా చూడాలని పేర్కొన్నారు. వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఎవరైనా ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి సంరక్షణకు తగిన సాయం అందేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా సంక్షేమ అధికారి జరీనా, తదితరులు పాల్గొన్నారు.

పేరుకే నూతన ప్రభుత్వ కళాశాల

- ఎస్ఎఫ్ఐ మహ్మదాబాద్ మండలం కార్యదర్శి మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ -మహ్మదాబాద్



పేరుకే నూతన ప్రభుత్వ కళాశాల మాత్రమేనని అక్కడ ఎలాంటి సౌకర్యాలు సిబ్బంది లేరని ఎస్ఎఫ్ఐ మహ్మదాబాద్ మండలం కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ కొత్తగా అడ్మిషన్స్ ప్రారంభం ప్రారంభించారని తెలిపారు.కొత్త రంగులతో మాత్రమే కళాశాలను ప్రారంభించారు తప్ప క్లాస్ రూమ్ లో బ్లాక్ బోర్డ్ కూడా లేని పరిస్థితి. ఫర్నిచర్స్ విషయం అయితే మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను భర్తీ చేయకపోవడం బాధాకర మన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గదులు లేక రెండో ఏడాది చదివే విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వలేక పోతున్నట్లు అక్కడ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారని గుర్తు చేశారు.మండల్ హెడ్ క్వార్టర్స్ లో ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన హాస్టల్ ని కూడా ఏర్పాటు చెయ్యాలని,కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించిన సర్వేలో పలు సమస్యలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు.తక్షణమే ప్రభుత్వ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని,సరిపడ ఉపాధ్యాయులను నియమించాలని,దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకున్న విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- ఎంపీడీవో మచ్చేందర్ శరత్ బాబు

నవతెలంగాణ -బాలానగర్



మండల ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజాపూర్. బాలానగర్ ఎంపీడీవో శరత్ బాబు. ఎంపీడీవో మచ్చేందర్ పేర్కొన్నారు.మంగళవారం ఈ సందర్భంగా ఎంపీడీవో మచ్చేందర్ శరత్ చంద్రబాబులు మాట్లాడుతూ..ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రానటువంటి లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సరి చేసికొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ధరఖాస్తు దారులు జిరాక్స్ అట్టి ప్రతులతో ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-00 గం.ల మధ్య మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తులోని పొరపాట్లను సరి చేసుకోవలసినదిగా ఆయన ప్రజలను కోరారు.ప్రజా పాలనలో సమర్పించిన రశీదు, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు,విద్యుత్ బిల్లు, ఎల్పిజి గ్యాస్, పాస్ బుక్, అన్నింటినీ జిరాక్స్ కాపీలతో పాటుఓటిపి చెప్పడానికి యజమాని లేదా కుటుంబ సభ్యుల ఫోన్ తో సంప్రదించాలన్నారు .జూన్ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పునః పరిశీలన పూర్తవుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మచ్చేందర్ కోరారు..

శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా దేవాలయాన్ని నిర్మించిన దాతలు దైవంతో సమానం అంటారు. తమ శక్తి సామర్థ్యాల మేరకు దేవాలయానికి ఖర్చుపెడితే తరతరాలు కుటుంబ క్షేమాన్ని భగవంతుడే చూసుకుంటాడని నమ్మకం ప్రజలలో ఉంది. అందుకే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ప్రభుత్వ టాస్క్ డైరెక్టర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల పునరుద్ధరణ నూతన నిర్మాణాలు చేపట్టి ప్రజల మెప్పు పొందుతున్నారు. కష్టాలలో ఉన్న మనిషికి సహాయం చేస్తే దేవుడు సహకరిస్తాడు. ఆ దేవుడికే మనం సహకరిస్తే అంతకన్నా వేరే భక్తి ఉండదు.అదే నమ్మిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల పునరుద్ధరణ చేపడుతున్నారు. పోలమూరుగ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి పెయింటింగ్ పనుల నిమిత్తం రూ.2,60,000/-(రెండు లక్షల అరవై వేల రూపాయల) విరాళం ఇచ్చారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం పొల్మూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించినటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోల్మూర్ గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయానికి రూ.2,60,000/- రూపాయలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్.రామచందర్ రెడ్డి, సి.భగవాన్,డి.హన్మంతు,జంగిరెడ్డి,రాంరెడ్డి పాల్గొన్నారు.



5 ఏళ్లలో మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- మహిళా శక్తి అవగాహన సదస్సు
- జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయ అభివృద్ధి చేసి కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమం అమలులో జిల్లాను మొదటి స్థానం లో నిలుపాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం లో మహిళాశక్తి కార్యక్రమం పై15 మండల సమాఖ్య అధ్యక్షులకు, డీపీఎంలకు, సీసీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో మహిళాశక్తి కార్యక్రమం లక్ష్యం నిర్దయించి బ్యాంక్ లింకేజి,స్త్రీ నిధి ద్వారా రుణ సౌకర్యం కల్పించి జిల్లాలో 14 కార్యక్రమాల అమలుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.మహిళా శక్తి ద్వారా 15 మండలాల్లో 158 గ్రామ సంఘాలతో 6747 మైక్రో ఎంటర్ ప్రైజెస్,జిల్లాలో 5 మహిళా శక్తి క్యాంటీన్ లు సమీకృత కలెక్టరేట్,మహబూబ్ నగర్ పట్టణం బస్ స్టాండ్,మూసా పేట్ హైవే,సి.సి.కుంట,జడ్చర్ల బస్ స్టాండ్ లలో 40 మందితో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 21 మందితో శుభ కార్యాలలో ఈవెంట్ మేనేజ్ మెంట్ ఒక యూనిట్,జిల్లా సమాఖ్య ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ,70మీసేవా కేంద్రాలు,1000 పాలిచ్చే గేదెలు,పెరటి కోళ్ళ పెంపకం 187 యూనిట్ లు,మొబైల్ చేపల రిటైల్ ఔట్ లెట్ కోయిల్ కొండ లో,మిల్క్ పార్లర్ జడ్చర్ల లో,సోలార్ యూనిట్ జడ్చర్లలో,మండలం కు ఒకటి చొప్పున పౌల్ట్రీ మదర్ యూనిట్ లు 15,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు 160,డ్వాక్రా మహిళా బజార్ జిల్లా కేంద్రం లో,శిల్పారామం లో 2,మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా సమాఖ్య,ఏ.పి.ఎం.లు,సి.సి.లు ఈ కార్యక్రమాలు అమలు లక్ష్యం ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఎస్.హెచ్.జిమహిళా సంఘాల సభ్యులకు శిక్షణ,బ్యాంక్ లింకేజి,స్త్రీ నిధి ద్వారా రుణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆదాయం కల్పించుటకు పాఠశాలల యూనిఫాం దుస్తులు కుట్టే పని అప్పగించినట్లు,పాఠశాలలు ప్రారంభం నాటికి యూనిఫాం కుట్టి అంద చేశారని వారిని అభినందించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు మహిళా గ్రామైక్య సంఘం అధ్యక్షులుగా పాఠశాలల్లో మౌలిక వసతులు పనులు చేపట్టి విజయ వంతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,అదనపు పి.డి. జోజప్ప ,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ను రద్దు చేయాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు సరికాదు
- తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ లిఅసోసియేషన్(ట్రెసా)కేంద్ర సంఘం
- ఎమ్మెల్యే వైఖరిని ఖండించిన రెవెన్యూ అసోసియేషన్..
- సంఘటనపై నేడు గౌరవ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలవనున్న ట్రెసా ప్రతినిధులు

నవ తెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి నిన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన అనుచరులతో వచ్చి మండల గిర్దావర్ వెంకట్ రెడ్డిని దుర్భాషలాడడం బాధాకరమని, తన అనుచరులు పరుష పదజాలంతో దూశించడం సరికాదని ట్రెసా రాష్ట్ర సంఘం ఆక్షేపించింది. సెలవు రోజుల్లో పని ఎలా చేస్తారని రెవెన్యూ ఉద్యోగులను మాట్లాడడం గర్హనీయమని సంఘం అభిప్రాయపడింది. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, రెవెన్యూ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రైతుల భూసమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులంతా జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు రాత్రి పగలు పని చేస్తున్నారని, ఈ పదిరోజుల్లో పెండింగ్ ధరణి దరఖాస్తులకు నివేదికలు పంపాలని సెలవు రోజుల్లో కూడా పని చేస్తున్నారని ఇటువంటి సమయంలో ఎమ్మెల్యే తహసీల్దార్ ఆఫీస్ కి వెళ్లి సిబ్బందిని ఆవేశంతో దూశించడం వల్ల యావత్ రెవెన్యూ ఉద్యోగులంతా ఆందోళన చెందుతున్నారని ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇప్పటికే సరైన రెవెన్యూ సిబ్బందిలేక క్షేత్ర స్థాయిలో చాలా పని ఒత్తిడితో రెవెన్యూ ఉద్యోగులు సతమతమౌతున్నారని తెలిపారు. అవసరమున్న చోట రిటైర్డ్ ఉద్యోగుల సహకారం తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రెవెన్యూ శాఖకు చాలా నష్టం జరిగిందని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి రెవెన్యూ శాఖను ఈ ప్రభుత్వం కాపాడుతుందని ఆశాభావంతో ఉన్నామని ట్రెసా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ప్రజా ప్రతినిధులంటే మాకు గౌరవం ఉందని,ప్రభుత్వ ఉద్యోగులు కూడా పాలనలో బాగమని వారు గుర్తించాలని కోరారు. బాలానగర్ సంఘటన విషయంలో ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆర్ఐ వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ను రద్దు చేయాలని మంగళవారం ట్రెసా జిల్లా కమిటీ కలెక్టర్ ను కలిసిందని, దీనిపై రెవెన్యూ మంత్రిని కలిసి నిర్ణయం తీసుకుంటామని ట్రెసా ప్రకటించింది.

సయ్యదా షారిష్ ముబీన్ కు ఘన సన్మానం

- ఆరేళ్లలోనే హాఫిజా కోర్సు చేసిన చిన్నారి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం షాసాబ్ గుట్ట నివాసిఅయిన మహ్మద్ హైదర్అలీ మనుమరాలు సయ్యదా షారిష్ ముబీన్ పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని కంఠస్థం చేసి హాఫిజా కోర్సు పూర్తి చేసింది. తల్లి జరీష్ తబస్సుమ్ కూడా హాఫిజా అలిమా కోర్సు చేయడంతో కూతురిని కూడా ఈ కోర్సు చేయడానికి ప్రోత్సహించారు. దీంతో చిన్నారి ముబీన్ నాలుగన్నరేళ్లలో పవిత్ర ఖురాన్ ను కంఠస్తం చేయడం ప్రారంభించి తన 6 ఏళ్ల వయస్సులో హాఫిజా కోర్సు పూర్తి చేయడం విశేషం

- ఘనంగా సన్మానం

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ చిన్నారి సయ్యదా షారిష్ ముబీన్ ను తన నివాసంలో ఘనంగా సన్మానం చేశారు. శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో హాఫిజ్ సలీం, హైదర్అలీ, నాయకులు అజ్మత్అలీ, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

గదుల నిర్మాణానికి గ్రహణం.,



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గదులు నిర్మాణానికి గ్రహణం పట్టింది. గత ప్రభుత్వం " మన ఊరి మనబడి పథకం" కింద వివిధ పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణాలు ప్రారంభించింది. అందులో భాగంగా ఇట్టి పాఠశాల కూడా అదనపు గదులు నిర్మాణాన్ని ప్రారంభం అయినాయి. ఈ సందర్భంగా ఇదివరకు ఉన్న పాత పాఠశాలను పడగొట్టిన జరిగింది .నూతన గదుల నిర్మాణ నిమిత్తం మొదటగా చకచగా పనులు జరిగిన, గత కొంతకాలంగా ఎలాంటి నిర్మాణాలు జరగడం లేదు.ఇట్టి పాఠశాల చాలా పురాతనమైనది,. ఇటి పాఠశాలకు ప్రస్తుతం రెండు గదులు మాత్రమే ఉన్నాయి ఐదో తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కావున త్వరితగతిన అదనపు గదులు పూర్తిచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

"నిధులు మంజూరు కావలసి ఉంది".



పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో గల ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణ విషయంలో నిధులు మంజూరు కావలసి ఉందని, నిధులు మంజూరు అయిన వెంబడి నిర్మాణాలు పూర్తి చేస్తాం.

భాస్కర్ సింగ్
ఆత్మకూరు మండల విద్యాధికారి

"నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి"



పాఠశాలలో గదుల కొరత ఉన్నది 5 తరగతులు నిర్వహి స్తున్న కేవలం రెండు చిన్న గదులు మాత్రమే ఉన్నాయి. నిర్వాహనకు చాలా ఇబ్బంది కలుగుతున్నది కావున గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.

బి బాలమణ్యం ,ఆత్మకూర్.

పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

- మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మిడ్జిల్

రాజకీయాలకు అతీతంగా గ్రామంలో ఉన్న పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని, పేదల ఆరోగ్యమే మహాభాగ్యమని దోనూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని దోనూరు గ్రామంలో యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ , ఈసీజీ, టుడి, వందమందికి పరీక్షలు నిర్వహించారు, అనంతరం ఉచితంగా బీపీ షుగర్ మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో దోనూరు గ్రామాన్ని ఆరోగ్య గ్రామంగా మార్చడానికి యువకులందరూ సహకరించాలని కోరారు. ప్రజలందరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని గ్రామ వైద్య సిబ్బందికి సూచించారు. పేదలకు సేవ చేస్తే ఎప్పుడు కూడా మర్చిపోరని తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్ , ఆశా వర్కర్లు, గ్రామస్తులు పి ఆంజనేయులు పి జంగయ్య ,సి పాండు,జి రాములు,వి నరేష్ గౌడ్,ఏరవి యాదవ్.సాకలిశివ,కే రవిచారి,కే జంగయ్య,సైదులు,పిపరశురాం,జిశివలింగం,మంగలి కిషోర్, ఎనరసింహులు, చెన్న శ్రీనివాస్,జిమల్లేష్,జి యాదయ్య, సి శేఖర్ ,జిరవి ప్రకాష్ ,ఎస్ బాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు,

అక్రిడేటెడ్ జర్నలిస్టుల బస్ పాస్ గడువు పొడిగింపు

-ఆన్‌లైన్‌లో బస్ పాస్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నవ తెలంగాణ
మహబూబ్ నగర్

రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల గడువును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) పొడిగించింది. ప్రస్తుత బస్ పాస్‌ల గడువు ఈ నెల 30తో ముగిస్తున్న నేపథ్యంలో సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రిడేటేషన్ కార్డుల కాల పరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ ఆర్టీసీ పౌర సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బస్ పాస్‌ల గడువును మూడు నెలల పాటు టీజీఎస్ఆర్టీసీ పొడిగించింది. అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. కాలపరిమితి పొడిగించిన ఈ బస్ పాస్‌లను గతంలో వలె దిరిగా ఎ %https://tgsrtcpass. com/journalist.do?categoryRFresh% లింక్ పై క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫొటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి. బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపిక చేసుకోవాలి.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | జూన్ 26, 2024 | www.navatelangana.com

మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ- పెబ్బేరు



మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను సీజ్ చేసి నెంబర్ ప్లేట్ వేయించుకున్న తర్వాత, తల్లితండ్రులు కౌన్సిలింగ్ ఇచ్చి బండ్లు వదలడం జరుగుతుందన్నారు. మండల ప్రజలందరికి విజ్ఞప్తి,తప్పని సరిగా అందరు నెంబర్ ప్లేట్ బండ్లకు అమర్చుకుని, మైనర్ పిల్లలకు బండ్లు ఇవ్వకూడదని కోరారు. తాము నిర్వహించే స్పెషల్ డ్రైవ్ లో బండ్లు దొరికితే వాటిని సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్ఐ హెచ్చరించారు. అంతకుముందు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వాహనాల డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

అంగన్వాడీ కేంద్రాల స్థితిగతులపై నివేదించండి

• అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల స్థితిగతుల పై వాస్తవిక నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, స్యాం , మ్యాం పిల్లల నివేదిక, సదరం క్యాంపుల ఏర్పాటు, వృద్ధుల మెంటేనెన్స్, ట్రాన్స్ జెండర్ల సాధికారత పై మంగళవారం మధ్యాహ్నం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు పెయింటింగ్, బొమ్మలు వేయించాలని సూచించారు. శ్యామ్ మ్యామ్ పిల్లల గుర్తింపు, నివేదిక ఇవ్వాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ల సాధికారత, సదరం క్యాంపు నిర్వహణ విధి విధానాలను పవార్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలో అంగన్వాడీ భవనాలు స్థితిగతులు, మౌళిక సదుపాయాలు, అప్గ్రేడ్ ద్వారా పూర్తి చేసిన పనుల వాస్తవిక నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. త్వరలో సమగ్ర సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మి సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్ లు, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ అధికారులతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులు, డ్రైనేజ్ వ్యవస్థలు, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలని, రోడ్డు పై ఎక్కడైనా గుంతలు తవ్వి ఉంటే చుట్టూ బారికెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నెలలో మూడు సార్లు తప్పకుండా నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లు శుభ్రం చేయించాలని, లాగ్ బుక్ పెట్టి శుభ్రం చేసిన తేది, చేసిన వారి సంతకం ఉండాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అంగన్వాడి, ఆశా వర్కర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. ఇళ్ల పై కప్పు పై టైర్లు, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్ బిరడాలు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. అందువల్ల వీటిలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ చేయించాలని తెలిపారు.ఫ్లెక్సీలు పెట్టిన వారి నుండి రుసుము వసూలు చేయాలని స్వపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రతి ఫ్లెక్సీ కి రుసుము విధించి పెట్టిన వారి నుండి వసూలు చేయాలని సూచించారు. ప్రోగ్రాం అయిన మరుసటి రోజు ఫ్లెక్సీ తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెస్టారెంట్ లు, హెూటళ్ళలో తనిఖీలు చేయాలని, సూచి శుభ్రత, వాడుతున్న ఆహార పదార్థాలు, కూరగాయలు నాణ్యత పరిశీలించి నిబంధన లు పాటించని వారి పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



వనపర్తి శివారులోని గోడౌన్లలో పరిశీలన

రైస్ మిల్లర్లు ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి శివారులోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయపల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్యాల గోడౌన్‌లో ఎస్‌పీఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్‌మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందన్నారు. మిగతా43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని, మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్, ఇతర అధికారులు సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

పెద్దమందడి : గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఏ.ఎన్ఎంలు, ఆశాలతో తరచూ సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకొవాలని సూచించారు. మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంత మంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ ఎంతమంది అన్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగ్గా నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో చేస్తున్న పరీక్షలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల రిపోర్టులు సకాలంలో అందజేయాలని సూచించారు. ల్యాబ్ లో పరీక్షలు చేయు విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

ధరణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టర్ పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయానికి సందర్శించారు. ధరణి రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై ధరణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీడిఓ, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు బ్లాకులు నేరుగా సింగరేణికే కేటాయించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- పెబ్బేరు

బొగ్గు బ్లాకులు నేరుగా సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) పెబ్బేరు మండల కమిటీ సమావేశం పెబ్బేర్ టౌన్ లో సీపీఐ(ఎం) పార్టీ మాజీ ఎంపీటీసీ జి బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాళా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాట ప్రారంభించిందని విమర్శించారు. రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి, హైదరాబాద్‌లోనే ఈ ప్రక్రియ ప్రారంభించటం ఆందోళనకరం ఉందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొనటం ఆశ్చర్యకరం. ఒకవైపు బొగ్గు బ్లాకును వేలం వేస్తూ, మరొకవైపు సింగరేణిని ప్రైవేటీకరించబోము అని మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారు అని అన్నారు. ఇది ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అన్నారు. తక్షణం వేలంపాట రద్దు చేయాలనీ, రాష్ట్రంలో బొగ్గు తవ్వే సంస్థగా సింగరేణికే బొగ్గు బ్లాకులు అప్పగించాలనీ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో రెండు ప్రైవేటు సంస్థలకు కేంద్రం కట్టబెట్టిన రెండు బొగ్గు బ్లాకులు కూడా తిరిగి సింగరేణికే అప్పగించాలని కోరారు.ఈనెల 28న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో సీపీఐ(ఎం)పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, కార్యదర్శి ఎండి పెద్దరాజా నాయకులు భాస్కర్, ఉషన్న ,దేవన్న ,లక్ష్మన్న ,జయరాం, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా నిరసన



వనపర్తి : ముక్కు పచ్చలారని మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని 5వ జిల్లా అధ్యక్షురాలు ఉమా,సహాయ కార్యదర్శి సాయిలీనా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం గాంధీ నగర్ లో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్‌నగర్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఉమా, సాయిలీల మాట్లాడుతూ 24 వ తారీఖున భద్రాది కొత్తగూడెం జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఈ ఘటనపై అక్కడి ఐద్వా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారని తెలిపారు.అనంతరం నిందితుడిని అరెస్టు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వానాయకత్వం గౌరీ,వెంకటమ్మ,పెంటమ్మసంధ్య ,మహేశ్వరి, అమృత, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య విద్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆప్త త్తలమిక్ అసిస్టెంట్ మురళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి మండలం గ్రామాల నుంచి 55 మంది కంటి రోగులు రావడం జరిగింది. వారిని వైద్య పరీక్షలు పరీక్షించగా 33 మందికి కంటి ఆపరేషన్లు అవసరమైనట్లు చేయడం జరిగిందన్నారు. వీరిని పాలమూరులోని ఏనుగొండలోని కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి మళ్లీ తీసుకురావడం జరుగుతుందని వారు తెలిపారు.

27న ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో సెమినార్

నవతెలంగాణ- వీపనగండ్ల

27న ఎన్పిఆర్‌డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బది రూల ఆశాజ్యోతి కవి, రచయిత హెలెన్ కె ల్లర్ 144 ఓ జయంతి సందర్భంగా వికలాంగుల విద్య ,స్థితిగతులు, ప్రభుత్వం పాత్ర , అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందని వనపర్తి జిల్లా ఎన్ పి ఆర్ డి అధ్యక్షులు ప్రభు స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా బదిరుల ఆశాజ్యోతి, కవి, రచయిత హెలెన్ కె ల్లర్ 14 4 వ జయంతిని పురస్కరించుకొని పి ,రమీజాబీ మెమోరియల్ అవార్డ్స్ 2024 ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని దివ్యాంగులు సెమినార్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పెంచండి

పెబ్బేరు : సాగర్ స్నేక్స్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటండి భావితరాలకు వాయువు ఇవ్వండి అంటూ... అల్లంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రగా "సాగర్ స్నేక్స్ సొసైటీ" వ్యవస్థాపకులు కృష్ణసాగర్ పాదయాత్ర... సోమవారం పెబ్బేరు షిరిడి సాయిబాబా ఆలయానికి చేరుకుంది. కార్యక్రమం అనంతరం స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణా సాగర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర నాయకులు వడ్డె ఈశ్వర్,వనపర్తిజిల్లా సంస్కృతిక విభాగం కన్వీనర్లు మేకల. ఎల్లయ్య, మేకల.నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, వర్కింగ్ కమిటీ కన్వీనర్ జి.బాలవర్ధన్... ఆల యాల కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి,కె.శ్రీనివాస్ గౌడ్, కిషోర్, బుచ్చయ్యశెట్టి,సంబు జయప్రకాష్ శెట్టి, అమర్,కళ్యాణ్ గౌడ్,అనిల్ గౌడ్,శేఖర్,కె.వినోద్, బన్నీ పాల్గొన్నారు.

జులై 7 న మాదిగల ఆత్మగౌరవ కవాతు

నవతెలంగాణ- వీపనగండ్ల

జులై 7 న వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో సన్నాహక సమావేశాన్ని ఎమ్మెస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులు మొలకలపల్ల పరశురాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస జిల్లా అధ్యక్షులు మీసాల నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను ఎస్సీ లోని అన్ని ఉప కులాలకు జనాభ నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని, జులై7నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వీపనగండ్ల సోషల్ మీడియా రవి వర్మ మాదిగ, మండల నాయకులు దయపు కృష్ణ ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకులు దేవుని మహేష్ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ తోలు రాముడు మాదిగ, కర్ణాకర్ మాదిగ, నాని మాదిగ ,ఉదయ్ కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

28 మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి పార్వతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు సకాలంలో హాజరుకావాలని, అధికారులు అందరూ తమ ప్రగతి నివేదికలు తో సకాలంలో హాజరుకావాలని కోరారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలివ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ -వనపర్తి

ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కాలెక్టర్కుమంగళవారం వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు మర్రికుంట మెయిన్ రోడ్డు నుండి ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టాంజనేయులు, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మండ్ల రాజు మాట్లాడారు. చాలిచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకున్న గ్రామ పంచాయితీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందాని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యిందని, గ్రామ పంచాయితీ కార్మికులు వారి పిల్లల కు విద్యకు సంబంధించిన వస్తువులు ఇప్పించడం కోసం డబ్బులు లేవని కార్మికులు వాపోతున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం కార్మికుల పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని, లేని పక్షంలో రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయితీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. గ్రామ పంచాయితీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గ్రామ పంచాయితీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000/- ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని, ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికుల కు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా నాయకులు ఎస్ రాములు, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, కోశాధికారి పుష్ప, జిల్లా నాయకులు హనీఫ్, దాసు, లక్ష్మీనారాయణ, పుల్లయ్య విజయలక్ష్మి చెన్నమ్మ ఆనంద్, ఎల్లయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



28న నరసింహులు పదవి విరమణ సన్మాన మహోత్సవం



నవతెలంగాణ- చిన్నంబావి

మండల పరిధిలోని కొప్పునూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరేటి నరసింహులు ఎమ్మే, బీఎడ్. జూలై 2018 సంవత్సరంలో పదవి ఉన్నతి పొందిన ఆయన 30 జూన్ 2024 వరకు కొనసాగుతూ ఈనెల 28న పదవి విరమణ సన్మాన మహెూత్సవం జరుగుతున్నది ఈ సందర్భంగా ఆయన 33 సంవత్సరాల సర్వీస్ కాలంలో ఆయన అనుభవాలు ఆయన పరిస్థితులు తెలియజేస్తూ ఆయన బాల్య విద్యాభ్యాసం కుటుంబ నేపథ్యం గురించి తెలుపుతూ ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ నా తండ్రి గోరేటి పెద్ద నరసింహ, తల్లి సాలమ్మ దంపతులకు నేను పెద్ద కుమారుని నా తర్వాత ఇద్దరు తమ్ముళ్లు పెద్ద తమ్ముడు వ్యవసాయ కూలీ రెండవ తమ్ముడు టీచర్గా పనిచేస్తున్నారు ముగ్గురు చెల్లెలు నా బాల్య విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి రెండో తరగతి వరకు సెయింట్ గైకాన్ గ్రామర్ స్కూల్ యుపిఎస్ కొత్త బ్రాహ్మణపల్లి నా స్వగ్రామం మాడుగుల మండలం లో జరిగింది మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు జడ్.పి.హెచ్.ఎస్ మాడుగుల మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్లో చదువుకోవడం జరిగిందని ఇంటర్ విద్యార్థులు కాచిగూడ జూనియర్ కాలేజ్ హైదరాబాద్లో చదువుకోవడం జరిగిందని ప్రభుత్వం స్పెషల్ డిఎస్సి వేయడంతో 1990 జాబ్ రావడం జరిగింది జాబు రావడం జరిగింది. పై చదువులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ కంప్లీట్ చేసి బీఈడీ దేవరకొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో పూర్తిచేసి, ఎమ్మే రామ్ రెడ్డి యూనివర్సిటీ లో పూర్తి చేసిన ఆయన 1990 డిసెంబర్ 19 తేదీ రోజు జాబ్ లో ఫస్ట్ అపాయింట్మెంట్ ఎస్ టిపిఎస్ బాఓజీతాండ లో 2015 సంవత్సరం వరకు పనిచేసి నుండి బదిలీ అయ్యి పరమటి తాండ పిఎస్ ఆ తర్వాత సిపిఎస్ ఆర్యపల్లి మాడుగుల మండలం లో పని చేయడం జరిగింది తదనంతరం పిఎస్ మాడుగుల ఆ తర్వాత స్కూల్ అసిస్టెంట్ తెలుగులో ప్రమోషన్ 2015 ఆగస్టు ఒకటి తారీకు రోజు జడ్పిహెచ్ఎస్ కుప్పునూరు గ్రామంలో చేరడం జరిగింది ఒక సంవత్సరం గస్టేడ్ హెడ్మాస్టర్ పర్వత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం జరిగింది తదనంతరం జులై 2018 నుండి ఎపిఎసి(ఫుల్ అసిస్టెంట్ చార్జ్) హెడ్మాస్టర్ గా కొనసాగుతు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటూ ఈనెల 28 రోజు పదవి విరమణ పొందుతున్న బాధగా సంతోషంగా ఎంతో మందిని ప్రయోజకుల్ని చేశానని తృప్తి అనిపిస్తుందని ఆయన అన్నారు ఆయనకు భార్య గృహిణి ఇద్దరు అబ్బాయిలు మొదటి అబ్బాయి సివిల్ కానిస్టేబుల్‌గా జాబ్ చేస్తున్నాడు కూతురు బ్యాంక్ క్యాషియర్ గా జాబ్ చేస్తున్నారు చిన్నబ్బాయి చదువుతూ ఉన్నాడు. నా రిటైర్మెంట్ జీవితకాలం అయిన బ్రాహ్మణపల్లి లో ఉంటూ నా చేతనైనంత వరకు పేద విద్యార్థులకు విద్యా విషయంలో సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.పదవి విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న కిల్లె గోపాల్, ఏ రాములు, హజరౌతున్నట్టు తెలిపారు.

మిషన్ భగీరథ
పైపు లైన్ పనులు ప్రారంభం

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని నాగర్ల బండ తండ గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న చిన్న తాండకు తాగునీటి సమస్యకు తీర్చేందుకు మిషన్ భగీరథ పైపులైన్ పనులు మంగళవారం రోజు ప్రారంభం అయ్యాయని చిన్న తాండ గ్రామానికి చెందిన తండా యూత్ నాయకుడు రత్లావత్ గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకొన్నదని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారి చొరవతో 900 మీటర్ల పైప్ లైన్ పను లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇస్లావత్ కృష్ణ, ఇస్లావత్ సోమ్లా, సీతారాం, నరసింహ, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

4వ తరగతి ఎంపికల కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హకీంపేట్‌లో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం 8 నుండి 9 ఏండ్ల బాల, బాలికలు కొరకై రాష్ట్రస్థాయి సెలెక్షన్స్ 2024 జూలైలో నిర్వహించనున్నారు. కలెక్టర్ వారి ఆదేశానుసారం, నాగర్‌కర్నూల్ జిల్లాలో బాల, బాలికలకు జిల్లాస్థాయి ఎంపికలు ఈ నెల 28న జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర) క్రీడా మైదానం, మెయిన్ రోడు, నాగర్‌కర్నూల్‌లో నిర్వహించబడును. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ ఎంపికలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పి.చిన్న ఓబులేష్, జిల్లా యువజన క్రీడల అధికారి వి.సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు దృష్టికి తీసుకురావాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను మండల విద్యా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించి పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థను, గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాల స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు పాఠశాలలలో వ్యక్తిగత మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన అన్ని సమస్యలను ముందుగానే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది'



నవతెలంగాణ-వంగూరు

60ఏండ్ల కాలంలో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దిన ఆదర్శ గురువు సామాజిక ఉద్యమ స్ఫూర్తి కలిగిన పులిజాల పరుశరాములుకు పదవి విరమణ తప్పదని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు జాన్వెస్లీ అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి వ్యవసాయ కూలిగా పని చేసు కుంటూ పేదరికాన్ని లెక్కచేయకుండా చదువులో రాణించి ఉద్యోగం సంపాదించి వేల మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది ఉన్నత స్థాయిలో ఉంచిన ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి కంటే పవిత్రమైనది మరొకటి లేదని డాక్టర్ లాయర్ యాక్టర్ చివరకు రాజకీయ నాయకుడు కావాలన్నా ఉపాధ్యాయుని ద్వారా నేనని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, చింత ఆంజనేయులు, దేశ్యా నాయక్, బి.ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా నాయకులు, యూటీఎఫ్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాట మీద నిలబడేది కాంగ్రెస్

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కొత్తేమి కాదని.. మాట తప్పని, మేడిమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం.. రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి.. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం అనే నినాదాన్ని నిజం చేసి చూపించారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. అన్నదాతను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం.. మాటమీద వినబడేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 48 లక్షల మంది అన్నదాతలకు.. రైతు రుణమా ఫీ విషయంలో రూ.31వేల కోట్లు ఏకకాలంలో మాఫీ చేయడం అభినందనీయ మన్నారు. ఆగస్టు 15, 2024 వరకు అర్హులైన ప్రతి రైతుకు రెండు రక్షణ రుణ మాఫీ వర్తింపచేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ విషయంలో అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, మంత్రి వర్గానికి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వంగ సంతోష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోడు భూముల పట్టాదారులకు రుణాలివ్వాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండలంలో వివిధ తండాలలో పోడు భూములు సాగు చేస్తున్న ముక్కిడిగుండం గేమియా నాయక్ తండ, వేడుక రావుపల్లి తండా, మారేడుమాన్ దీన్నే, యాపట్ల, యంగంపల్లి తండా, ఎర్రగట్టు బొల్లారం, చెంచు భ్రమరంభ కాలనీ, లచ్చు నాయక్ తండా, రాము నాయక్ తండ, చెంచు కాలనీ వారందరికీ హక్కు పత్రాలు ఇచ్చారు. కానీ ఆ భూములకు సాగు చేసుకోవడానికి గిరిజన రైతుల దగ్గర ఆర్థిక స్తోమత లేక లక్షల రూపాయలు అప్పులు చేసి పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. గిరిజనులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకొని పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. ప్రైవేటు వ్యక్తుల దగ్గర వడ్డీలు కట్టలేక అప్పుల భారం మీద పడి గిరిజన రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే పట్టాలిచ్చిన తర్వాత పోడు భూములు సాగు చేసుకోవడానికి గిరిజన రైతులకు ఆర్థికంగా చతికిన పడి ప్రైవేట్ ఆసాముల దగ్గర ఆశ్రయిస్తు న్నారని గిరిజన రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పోడు సాగు చేస్తున్న వ్యవసాయ గిరిజన రైతులకు వ్యవసాయ రుణాలు క్రాప్‌లోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజన పేద రైతులకు అప్పుల బారిన పడకుండా జాగ్రత్తలు వహిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ లేనియెడల వివిధ తండాలలో పోడు వ్యవ సాయం సాగు చేసుకుంటున్నా రైతులందరినీ ఐక్యం చేసి బ్యాంకు ముందర బైటాయించి ధర్నా చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.రాముడు, సుక్యా, బొజ్జ నాయక్, కొర్ర రాము నాయక్, శంకర్ నాయక్, గౌడ్ నాయక్, సూర్య నాయక్, చంద్రు నాయక్, గిరిజన రైతులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కాన్ఫరెన్స్ విజయవంతం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పెద్ద కార్పాముల గ్రామంలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు, రైతులు పాల్గొని విజయవంతం చేశా రని ఏడీఓ రవి అన్నారు. రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో నియోజకవర్గంలోని పలువురు రైతులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలని నేరుగా అడిగి తెలుసుకున్నారు. కొందరు రైతులు రైతు భరోసాను 10 ఎకరా ల భూమి ఉండే వారికి ఇవ్వాలని, మరికొందరు రైతులు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, సాగులో ఉండే రైతులకు రైతుబంధు ఇస్తే బాగుంటుందని, ప్రభుత్వ ఉద్యోగులకు రైతుబంధువును ఇవ్వవద్దని, పలు రైతులు తమ అభిప్రా యాలను తెలిపారని ఏడీఓ తెలిపారు. మంత్రి, అధికారులు మాధ్యమాలలో వచ్చే వార్తలను నమ్మవద్దన్నారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చి రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొన్నందుకు అధికారులు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పి.ఉదయ్‌కుమార్, కొల్లాపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏ రవికుమార్, కోడేరు, పెద్దకొత్తపల్లి ఇన్‌ఛార్జి ఎంఏఓ శ్రీరామ్, ఎంఈఓ రమేష్, డివిజన్ ఏఈఓ, రైతులు నాగపూరి విష్ణు, పరుమల శ్రీనివాస్ రెడ్డి, పులుపాల రాజశేఖర్ రెడ్డి, నక్కలపల్లి సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

చెంచు గూడాలలో మెడికల్ క్యాంపులు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోగల వివిధ చెంచు గూడాలలో ప్రజారోగ్యం దృష్ట్యా ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వివిధ రకాల వ్యాధులను అనగా బీపీ, షుగర్ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగానే పరీక్షలు చేసి వారికి సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సాయికుమార్, మలేరియా ఆఫీసర్ రామ్మోహన్, నర్సులు ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ ప్రగడ్బందీగా ఉండాలి

- డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు
- నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి




నవతెలంగాణ - తెలకపల్లి

గ్రామాలలో నర్సరీల నిర్వహణ ప్రగడ్బందీగా నిర్వహించి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని నాగర్‌కర్నూల్ డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మారెడ్డిపల్లి, గౌరెడ్డిపల్లి గ్రామాలలోని నర్సరీలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, టెక్నికల్ అసి స్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు నర్సరీల నిర్వహణలో తీసుకోవాల్సిన మెలకువలు, నాటిన మొక్కలను సంరక్షించే విధానం గురించి సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నాటాల్సిన మొక్కల లక్ష్యానికి అనుగుణంగా గుంతలు తీయించుటకు, వర్షాలు పడగానే మొక్కలు నాటుటకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో మల్లేష్, టీఏలు సంధ్య, పర్వతాలు, ఈసీ రామస్వామీ, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్లు రామస్వామి, మేట్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో బీఆర్ఎస్ నాయకులు

- నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి కోసం పలువురు ప్రయత్నం
- ఇన్‌ఛార్జి పదవి ఉప్పల వెంకటేష్‌కు వచ్చే ఛాన్స్..?



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

వరుస ఓటములు ఎదురు అవుతుండడంతో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అయోమయంలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జైపాల్ యాదవ్ మూడో స్థానానికి పడిపోవడంతో ఆ పార్టీ నియోజకవర్గంలో డీలపడింది. అయినప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అధిష్టానం జైపాల్ యాదవ్‌కే ఇన్‌ఛార్జి బాధితులు అప్పగించింది. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సైతం మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే జైపాల్ యాదవ్‌కు అసెంబ్లీ ఎన్నికలలో 40వేల పైచిలుకు ఓట్లు రాగా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మాత్రం 50వేలకు పైగా ఓట్లు వచ్చాయి. దీంతో నియోజకవర్గంలో పార్టీని కాపాడుకునేందుకు పలువురు నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇన్‌ఛార్జి పదవి కోసం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతో పాటు తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తీవ్రంగా ప్రవర్తిస్తున్నారు. కల్వకుర్తి పట్టణంలో ఎంపీ ఎన్నికల సందర్భంగా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదు. తలకొండపల్లి మండలంలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మెజార్టీ ఓట్లు రావడంతో ఉప్పల వెంకటేష్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి కావాలని పట్టుబడుతున్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ విషయంలోనే ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన వివరాలు వెల్లడించినట్లు సమాచారం.

పార్టీ మారేందుకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పార్టీ మారేందుకు ప్రయత్నించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. బీజేపీలో చేరాలని ప్రయత్నించి సోషల్ మీడియాలో పలు సందేశాలు సైతం పంపారు. అయినప్ప టికీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యేను చేర్చుకోవడానికి ఇష్టపడలేదని తెలుస్తుంది. దీంతో చేసేది లేక అదే పార్టీలో కొనసాగినట్లు ప్రచారం ఉంది.

కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి ఉప్పల వెంకటేష్ కేనా..?

అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరి మిషన్ భగీరథ, కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవి తగ్గించుకున్న తలకొండపల్లి జడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్‌కు కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి పదవి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు కేసీఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉండటం వల్ల ఆయనకు ఈ పదవి వస్తుందని ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఆ పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

ప్రభుత్వ ధనం వ్యర్థం కావద్దనే ఉద్దేశంతోనే రైతు భరోసా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



నవ తెలంగాణ-కందనూలు

ప్రభుత్వ ధనం వ్యర్థం కావద్దనే ఉద్దేశంతోనే రైతు భరోసా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి రైతు భరోసా, ప్రస్తుత వానాకాలం పంటలపై శాస్త్రవేత్తలతో సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ధనం వ్యర్థం కావద్దనే ఉద్దేశ్యంతో రైతు భరోసా కార్యక్రమం మరింత పకడ్బందీగా, సమర్థవంతంగా, జాగ్రత్తగా అమలు చేయుటకు ప్రభుత్వం రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంపై అందరి సూచనలు పరిగణలోకి తీసుకొని సబ్ కమిటీతో చర్చించి జులై 15లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. పలు జిల్లాల రైతు వేదికల నుంచి రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసాను అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అపోహలను నమ్మవద్దని, రైతులకు పూర్తి న్యాయం చేకూరేవిధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయన్నారు. ఎంత విస్తీర్ణం పంటలు పండిస్తే అంత విస్తీర్ణానికి రైతు భరోసా అందించాలని, పరిమితి విధిస్తే అంతలోపే పంటలు వేసే అవకాశముందన్నారు. అదేవిధంగా కౌలుదారులకు, రైతులకు రైతు భరోసాను సగం సగం అందించాలని, నిజంగా వ్యవసాయం చేస్తున్న అందరికి సకాలంలో రైతు భరోసా అందించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ షరతులు లేకుండా రుణమాఫీ వర్తిపచేయాలని, వ్యవసాయ అనుబంధ పనులకు ఉపాధి హామి పనులను అనుసంధానం చేయాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో, నాగర్‌కర్నూల్ తూడుకుర్తి గ్రామంలోని రైతు వేదికలో, గ్రామంలోని రైతులు, కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్ రైతులతో మాట్లాడుతూ ఆర్గానిక్ పంటలకు మంచి డిమాండ్ ఉందని, ఆ దిశగా పంటలు సాగు చేయాలన్నారు. మార్కెటింగ్ అవకాశాల మేరకు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా రైతులు కూడా ముందుకువచ్చి పంటలు సాగు చేయాలన్నారు. అన్నదాతకు ఆలంబనగా రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం ద్వారా రైతులకు అధిక దిగుబడులు సాధించడంలో మెళకువలు, సలహాలు, సూచనలు, సాంకేతిక ఉపకరణాల వినియోగంపై అవగాహన కలిగిస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ ఎమ్మార్వో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎంఆర్, రైస్‌ని తక్షణమే అందజేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

సీఎంఆర్, రైస్‌ని తక్షణమే అందజేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మిల్లర్లతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే ప్రభుత్వానికి అప్పచెప్పాలని మిల్లర్లను హెచ్చ రించారు. వానకాలం 2023-24కు సంబంధించి, 49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌ను ప్రభుత్వానికి చెల్లించగా, ఇంకనూ 41,458 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని చెల్లించవలసి ఉన్నదని తెలిపారు. మిల్లర్లకు ఎన్నిసార్లు హెచ్చరిం చినా, సీఎంఆర్ బియ్యం అప్పజెప్పడం లేదని కనుక మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ముందుగా సీఎంఆర్ బియ్యం చెల్లించనీ మిల్లర్ పైనే చర్యలు ఉంటాయన్నారు. క్రిమినల్ చర్యలతో పాటు ప్రాపర్టీని రికవరీ చేస్తామ న్నారు. వీలైనంత తొందరగా సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పాలన్నా రు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతా రామ రావు, డీఎస్ఏ స్వామీ కుమార్, డిస్ట్రిక్ట్ మేనేజర్ బాలరాజు,మిల్లర్లు పాల్గొన్నారు.

నేడు వ్య. కా. స. జిల్లా శిక్షణా తరగతులు



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని యోగ భవనంలో బుధవారం నిర్వహించే నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ జిల్లా లోని వ్యవసాయ కార్మికులు సీనియర్ మెట్లు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ, కేవీపీఎస్ మండల అధ్యక్షులు కాశన్న, తిరుపతయ్య పాల్గొన్నారు.

క్రిమినల్, న్యాయ చట్టాలపై జిల్లా పోలీస్‌లకు శిక్షణ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నూతన క్రిమినల్, న్యాయ చట్టాలపై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు. నూతన క్రిమినల్, లా చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అన్యాయం గురించి తెలియపరిచారు. ఈ నూతన క్రిమినల్ న్యాయ చట్టాలు నేర విచారణలో భాగమై ట్రయల్ స్టేజీలు, ఆవిష్కరణలు, లింగ సమానతపై, లింగ వివక్షతలను రూపుమాపటంతో పాటు లింగ సమ్మేళనాన్ని, నేర బాధితులకు ప్రత్యేక రక్షణ చట్టాలు, విచారణ పద్ధతులను పటిష్టపరిచి వేగవంతం చేయనున్నాయని ఎస్పీ చెప్పారు. ఈ శిక్షణ శిబిరానికి హాజరైన పోలీసు ఉన్నతాధికారులను, న్యాయవాదులను, ఆచార్యులు డాక్టర్ వి.బాలకృష్ణారెడ్డి, మహేంద్ర లా యూనివర్సిటీ వారు సాధారణంగా ఆహ్వానిస్తూ ఇగ్నోరెన్స్ ఆఫ్ లా నాట్ ఎక్స్క్యూజిబుల్ అనగా చట్టం యొక్క అజ్ఞానం క్షమించరాదు. అను న్యాయ సూత్రాన్ని వివరించారు. నూతన క్రిమినల్ న్యాయ చట్టాలు పౌరులకు మరింత దగ్గరవడానికి రూపుదిద్దుకున్నవని చెప్పారు. పోలీసు అధికారులకు దీనిపై జాగరుకత ఎంతో అవసరమని సూచించారు. ఆచార్యులు డాక్టర్ వి.బాలకృష్ణారెడ్డి గత దశాబ్దం పైబడి విశ్వవిద్యాలయాలకు సామాజిక బాధ్యత అనే అంశం పట్ల చేసిన వినూతనమైన విశేష సేవలు సమాజానికి ఎంతగానో దోహదపడుతున్నవని, పౌరులకు మెరుగైన భవిష్యత్తును అందించడానికి మహీంద్రా లా యూనివర్సిటీ వారు తమ వంతు పూర్తి సహాయ సహకారాలను ఎల్లవేళలా సమాజ శ్రేయస్సు కొరకై ముందుంటామని చెప్పి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏడీడీఎల్ఎస్ పి.రామేశ్వర్, తెలంగాణ హైకోర్టు న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు ఏపీ సురేష్, మధుసూదన్ రెడ్డి, కే.శివచరణ్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిలిచిన మధ్యాహ్నం భోజనం

- 6 నెలలుగా పెండింగ్‌లో బిల్లులు
- వంట చేసేందుకు ఆసక్తి చూపని మహిళలు



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం మధ్యా హ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. వంట ఏజెన్సీలకు బిల్లులు చెల్లించక పోవడంతో వంట చేయడానికి మహిళలు ఆసక్తి చూపడం లేదు. దీంతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు కావడం లేదు. లింగాల మండలం అంబటిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతినెల విద్యార్థులకు వంట ఖర్చులు రూ.30వేల పైగా అవుతుంది. గత ఆరు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం లేదు. పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుండి వంట చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో విద్యా ర్థులు మధ్యాహ్నం భోజనానికి ఆకలితో ఇంటికి పరుగులు పెడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్నం భోజ నం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణిని నవతెలంగాణ వివరణ కోరగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని వంట చేయడానికి మహిళలు ఎవరు ముందుకు రావడం లేదని, తను బదిలీపైన ఇక్కడికి కొత్తగా వచ్చాను. గ్రామ పెద్ద మనషులతో చర్చించి మధ్యాహ్న భోజన పథకం అమల య్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టణంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశా నాయక్



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని 213 సర్వే నెంబర్‌లో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశం నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టాలు ఉన్న లబ్ధిదారులు 213 సర్వే నెంబర్‌లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011లో పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు పట్టాలు పంపిణీ చేశారు. పట్టాలు ఉన్న లబ్ధిదారులకు సమాచారం ఇవ్వకుండా అధికార అహంకారంతో, అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలలో డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మాణం చేసింది. డబుల్ బెడ్ రూమ్‌లు పేదలకు కేటాయించడంలో అధికారులు పాలకులు, వ్యత్యాసం చూపించాలని మండిపడ్డారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. ఇంకా 500 ప్లాట్లు మిగిలున్నాయి. పట్టాలు ఉన్న లబ్ధిదారులకు ఇళ్ల సలాలు కేటాయించాలని వారి డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాను గెలిచిన వెంటనే పేదలకు ఇళ్లస్థలాలు ఇస్తామని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీ ఇచ్చారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. పేదల ఇళ స్థలాలపైన అధికారులు పాలకులు, రాజకీయం చేయడం తగదన్నారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల తరపున ప్రజా ఉద్యమాలు చేయడం జరుగుతుందని, పేదల ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేస్తే పోలీసులు కేస నమోదు చేసి జైలుకు పంపించాలని గుర్తు చేశారు. సర్వేనెంబర్ 236, 237లలో సీపీఐ(ఎం) అలుపెరుగని పోరాటాలు చేయడం వల్ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1142 మందికి ఇళ్లస్థలాలు పట్టాలు ఇచ్చిందని, ఆ స్థలాలలో పేదలు ఇల్లు నిర్మించుకొని సంతోషంగా నివాసం గడుపుతున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తు కాలంలో పేదల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎస్.మల్లేష్, శంకర్ నాయక్, మహిళా సంఘం నాయకురాలు నిర్మల లబ్ధిదారులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీఓ సభ్యులు



కందనూలు : నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ బదావత్ సంతోష్‌ని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం టీఎన్‌జీఓ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కార్యదర్శి ఆర్.లక్ష్మణ్, కోశాధికారి ఎండి.షర్ఫుద్దీన్, సహాధ్యక్షులు పనుల సత్యనారాయణ యాదవ్, నాగర్‌కర్నూల్ తాలూకా అధ్యక్షులు ఎండి.నజీర్, కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే.వెంకటేష్, జిల్లా కమిటీ నాయకులు బాలరాజు, వేణుగోపాల్ రెడ్డి, సుభాష్, జిల్లా ఇరిగేషన్ ఫోరం సభ్యులు పెద్దయ్య, రామకృష్ణ, చేతన్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ సెక్రెటరీల ఫోరం అధ్యక్షులు గోదరాజు, నాయకులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా



నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో దాదాపు 60వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలలో, వైకుంఠధామాలు తదితర పనుల్లో శ్రమిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. అయినా ప్రభుత్వం చేసిన పనికి వేతనాలు ఇవ్వకుండా కార్మికులచే వేట్టి చాకిరి చేయిస్తున్నారని పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు 12గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ డీఎల్‌పీఓ వరలక్ష్మికి వినతిపత్రం ఇస్తూ ఈ మహాధర్నాను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, గ్రామపంచా యతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, తిరుపతయ్య, వెంకటరెడ్డి, మైబూస్ గొర్ల స్వామి పాల్గొన్నారు.

'ప్రయివేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి'



కొల్లాపూర్ రూరల్ : ప్రయివేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు తిరుపతినాయక్ మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రవేట్ పాఠశాలలలో పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫామ్‌లు పేరు మీద స్కూల్స్ వ్యాపారాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ఆఫీస్ ఆపరేటర్ విష్ణుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే కొల్లాపూర్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో విద్యాధికారులు పరివేక్షణ చేపట్టాలని కోరారు. తక్షణమే పేద విద్యార్థులకు 25శాతం ఉచిత సీట్లు కల్పించాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్, నాగరాజు, సాయి, కార్తీక్, శ్రీను పాల్గొన్నారు.

ఎంపీ డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా మంగళవారం ఢిల్లీలోని పార్లమెంటులో తెలుగులో ప్రసంగం చేస్తూ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గొడుగు శ్రీనివాసులు, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ సర్పంచులు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సత్యం, పగిడాల చిన్నయ్య, విష్ణువర్ధన్ రెడ్డి పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు రవికుమార్, ఆంజనేయులు, ప్రతాప రెడ్డి, శశికళ శివశంకర్, వెంకటస్వామి, రామచంద్రయ్య పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చరవాణీ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

నూతన మండల కార్యవర్గాల ఎన్నిక

నవ తెలంగాణ - ఊట్కూర్



ఏ.ఐ.పీ.కే.ఎస్, /ఏ.ఐపీకేఎంఎస్ నూతన మండల కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగిందని నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ.ఐ.పీ.కే.ఎస్ మండల అధ్యక్షులుగా టీ. చంద్రములు, ఉపాధ్యక్షులుగా ఎస్ బాబు, ఎల్ గోవిందు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ అంజప్ప ,సహాయ కార్యదర్శిగా నాగప్ప, కోశాధికారి చిన్న బాలు తో పాటు 11 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే ఏఐపీకేఎంఎస్ మండల అధ్యక్షులుగా ఎల్కోటి చెన్నప్ప, ఉపాధ్యక్షులుగా ఓబులాపూర్, హనుమంతు, సుందరి వెంకటేష్ ,వల్లం పల్లి , హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా కొల్లంపల్లి మల్లేష్ ,సహాయ కార్యదర్శులుగా వై వెంకటయ్య, రాజేశ్వరి, కోశాధికారి లొడ్డ తమ్మప్ప తో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలంలోని 22 గ్రామాల నుంచి ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని వినతి



మక్తల్ : మక్తల్ పట్టణంలో వీఓఏల సమస్యలు పరిష్కరించాలని మక్తల్ మండల సమాఖ్య ఏపీఎంకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ యూనియన్ జిల్లా కో-కన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సంఘాల బలోపేతానికి పనిచేస్తున్న వీవోఏలు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్న పరిస్థితి ఏర్పడిందని, మే నెల వేతనం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్ తో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వాలు ఒకపక్క మహిళా సంఘాలను బలోపేతం చేయాలని చెబుతున్న వీవోఏల సమస్యలపై పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. వెంటనే వీవోఏ మే నెల వేతనం విడుదల చేయాలని, కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో వీవోఏల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డి యూనియన్ జిల్లా నాయకులు బాలప్ప మండల కార్యదర్శి , జ్యోతి కోశాధికారి , సభ్యులు రాధా, రాజు, మౌనిక, శైలజ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రేపటి భూ సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు , కార్యదర్శులు బాలప్ప, గోపాల్



నవతెలంగాణ - మరికల్

నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎస్ ఆర్ గార్డెన్లో జరిగే భూ సదస్సులో భూమి సాగు చేస్తున్న పేదలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు , కార్యదర్శులు బాలప్ప, గోపాల్ కోరారు. మరికల్ మండల కేంద్రంలో 449 సర్వే నెంబర్లు సాగు చేసిన భూములను పరిశీలించి, భూ బాదితులతో మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో 449 సర్వేనెంబర్లో సాగు చేస్తున్న రైతులకు పట్టా పాసు పుస్తకాలు , ఇవ్వాలని ఎస్ ఆర్ గార్డెన్లో జరుగు సదస్సులో స్థానిక శాసన సభ్యురాలు పర్ణికా రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలో భూములు సాగు చేసుకుంటున్న పేదలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు, బీంరాజ్, బసేపల్లి మల్లయ్య, సుదర్శన్, ట్రైసన్ రఘు, వెంకటేష్, బొంత రాములు, లక్ష్మమ్మ , మరికల్ భూ సంరక్షణ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ తైబజార్ వేలం

నవ తెలంగాణ - మరికల్



మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తైబజార్ వేలంను శుక్రవారం 28-06-2024న గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మరికల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూరగాయల బజార్ వేలం కార్యక్రమానికి గ్రామ తైబజార్ వేలం పాడేవారు శుక్రవారం ఉదయం 10 గంటల లోపు మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రూ.50 వేల నగదు డిపాజిట్ చెల్లించి రసీదు పొందాలని పేర్కొన్నారు. గడువు తరువాత వచ్చిన డిపాజిట్‌ను స్వీకరించబడదని తెలిపారు. వేలం షరతులు, ఇదివరకు ఎవరైనా వేలంకు సంబంధించిన బకాయిలు ఉన్నచో వారు వేలంలో పాల్గొ నుటకు అనర్హులని, వేలం పొందిన గుత్తేదారు సోమవారం నిర్వహించి సంత నందు ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ఉండేటట్లు చూడాలని, వేలం లో డిపా జిట్ చెల్లించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనాలని సూచించారు. ఇతరులు పాల్గొని వేలం పాడరాదని, ఏదైనా కారణం చేత గుత్తేదారుకు నష్టం వచ్చిన ట్లయితే గ్రామపంచాయతీ బాధ్యత వహించదని, ప్రభుత్వం నిర్వహించిన వేలం ఎఫ్ జెడ ప్రైస్ రానట్లయితే అప్సెట్ ప్రైస్ రానట్లయితే తిరిగి వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి వేలంలో ఎవరైతే ఎక్కువగా సేబార (వేలంపాట గెలుచుకున్న) పొందిన అతని డిపాజిట్, రెండవ వేలం పాడిన వారి డిపాజిట్లు ఉంచుకొని మిగతా వారి డిపాజిట్లు తిరిగి ఇవ్వబడునని తెలిపారు. వేలం పొందిన గుత్తేదారుల నిబంధన ప్రకారం తేదీ 01-07-2024 నుంచి 31-03-2025 వరకు నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వేలం పొందిన గుత్తేదారులు మీ పేరిట వేలం సేబేరన ఆయన మొత్తం నాకు సరిపోవు సొంత ఖర్చులతో ఇళ్లను గాని, స్థిర ఆస్తులను, గాని రిజిష్టర్ చేసి ఇవ్వాలని పేర్కొన్నారు. వేలం పొందిన గుత్తేదారులు సేబార మొత్తం డబ్బులు 1/4 వ వంతు డబ్బు వేలం పొందిన నుండి మూడు రోజులలోగా గ్రామపంచాయతీ నిధికి చలన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గడువులోపు చెల్లించనిచో రెండవ పాటదారునికి ఇవ్వబడదు, మీరు ఇచ్చిన డిపాజిట్ తిరిగి ఇవ్వబడదని, సేబార పొందిన మొత్తం 1/4 వంతు పోను మిగతా డబ్బుకు 4 సమాన కిస్తులలో ఎస్బీఐ బ్యాంకు చెక్కులు 4 ఈ క్రింది విధలుగా ఇవ్వాలని, 05-07-2024. 05-08-2024 ,05-09-2024,05-10-2024. ప్రతి నెల 5వ తేదీ లోపల ఎస్బీఐ బ్యాంక్ నందు చెక్కులు వేయబడును ,ఒకవేళ వారి ఖాతాల యందు వేలం డబ్బు లేనట్లయితే చెక్ బౌన్స్ కింద చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకునున్నట్లు తెలిపారు. వేలం రద్దు పరచుటకు తిరిగి వేలం వేయుటకు పూర్తి అధికారములు, గ్రామపంచాయతీకి ఉన్నాయని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వైద్యులు వినోద్ భవానీ సాయిరాం

నవ తెలంగాణ - ఊట్కూర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యులు వినోద్ భవాని సాయిరాం సూచించారు. సోమవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి టాస్క్ ఫోర్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ , వైద్యాధికారి సాయిరాం వినోద్ డాక్టర్ భవాని , ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ హాజరై సీజనల్ వ్యాధుల పై చర్చించారు. ఈ వర్షాకాలంలో వచ్చే రెండు నెలల్లో మలేరియా డెంగు వ్యాధులు అలాగే నీళ్ల విరోచనాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని,ఈ వ్యాధుల నుంచి ముందు జాగ్రత్తగా తీసుకునే చర్యలపై చర్చించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ల కాలువలలో మురుగు జమగానీయకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఫ్రైడే డ్రై డే ను ప్రతిరోజు నిర్వహించాలని , ఎక్కడైనా నీటి కుళాయిల లీకేజీలు , గుంతలలో ఎక్కడైనా నీరు ఆగి ఉన్నచో వెంబడే దాన్ని పసిగట్టి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్య శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో తిరుగుతూ సమాచారాన్ని సేకరించి పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు, మణిమాల, సురేష్‌లు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

నమోదైన కేసులలో పారదర్శకంగా పగడ్బందీగా విచారణ చేపట్టాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా పోలీస్ స్టేషన్లలోని గ్రేవ్ నాన్ గ్రేవ్ పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరితగతిన న్యాయ అధికారులతో సమన్వయం చేసు కుంటూ పెండింగ్ కేసులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదు దారుల ఫిర్యాదులు, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని, వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొవాలని బాధితులకు న్యాయం అందే విధంగా చూడాలని వారికి భరోసా కల్పించాలని సూచించారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని పూర్తి పారదర్శ కంగా కేసులను ఇన్వెస్టిగేషన్ చేయాలని, పెండింగ్లో ఉన్న సీసీనెంబర్లను త్వరగా తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం సందర్భంగా భూములకు సంబంధించిన పంచాయతీలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సివిల్ కేసులు కోర్టులో పరిష్కరించుకోవాలని బాధితులకు సూచించాలని సూచించారు. గ్రామాలలో ప్రజలతో మమేక మౌతూ వారితో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకోవాలని, ఎక్కువగా భూ తగాదాలు జరగకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసు నిఘా ఏర్పాటు చేస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని సూచించారు. నేరాల నిర్మూలనకు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, ఈ చలాన్ , ఈ పెట్టి కేసులు నమోదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదల నివారణకు వాహనదారులకు అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు ప్రజలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన నూతన చట్టాలపై అధికారులందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వసంత రామ్ లాల్, భాగ్య లక్ష్మి రెడ్డి, కుర్మయ, నవీద్, అబ్దుల్ ఖాదర్,మురళీ,నరేష్, ఏఎస్ఐ సమీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

పెట్టుబడిదారుల, కార్పొరేట్‌లకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతు వ్యవసాయ కార్మికుల సభలో ఆయా సంఘాల నాయకుల పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఉట్కూర్ లోని ఉర్దూ భవన్ లో రైతు -వ్యవసాయ కార్మికుల సాధారణ సభ్యుల సమావేశం వై చెన్నప్ప , ఎస్ బాబు అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ,నాయకులు జీ వెంకట్ రెడ్డి ,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు కిరణ్ మాట్లాడారు. దేశంలో రైతులు వ్యవసాయ కార్మికులు వారి వారి సమస్యల కోసం వేరుగా సంఘాలు ఏర్పాటు చేసుకొని సమస్యల సాధన కోసం పోరాడాలన్నారు . విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు సబ్సిడీపై ఇవ్వాలని , భూమి, రైతాంగ సమస్యల కోసం రైతులు, నాణ్యమైన విద్య ఉపాధి మౌలిక సదుపాయాల కోసం వ్యవసాయ కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యం కావాలన్నారు.దేశంలో వేగంగా పెట్టుబడిదారీ విధానాలు అమలు అవుతున్న తరుణంలో కార్పొరేట్లు తమ దోపిడీ విధానాలను అమలు కోసం ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్మికుల ప్రజల మీద తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం తెచ్చిన మూడు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ సుదీర్ఘ పోరాటం నిర్వహించి చట్టాలను వెనక్కి తీసుకునే విధంగా పోరాడి విజయం సాధించారన్నారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు యాంత్రీకరణ రావడంతో వ్యవసాయం వ్యయం భారీగా పెరిగిందన్నారు . ప్రభుత్వ సహాయాలు సబ్సిడీలు తొలగించిందని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు పెరగ టంతో రుణాలు తీర్చలేకరైతాంగం బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. గిట్టుబాటు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. స్వామినాథన్ సిఫారసులను ఆధారంగా ఎంఎస్పీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, కార్మికుల హక్కులు కనీస వసతులు సంక్షేమ పథకాలు అమలుకై పోరాడాలన్నారు. దేశంలో 40 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వారికి ఎలాంటి జీవన భద్రత లేదని, ఉపాధి హామీ ద్వారా పని దొరకటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 72 కోట్లు అవసరం కాగా 2023 సంవత్సరంలో కేవలం రూ. 72 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఎన్ఆర్ఈజీస్ పథకాన్ని నిధులు తగ్గించి నిర్వీర్యం చేసిందని, దీనికోసం పనిచేసిన కూలీలకు వేతనాలు పెండిం గ్ లో పెట్టిందన్నారు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహిం చుకోవాలని ఒకరినొకరు సహకరించి ప్రభుత్వ దో పిడీ విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ కు వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కనుక రాయుడు ,కే మల్లేష్, లింగప్ప , పగిడిమర్రి రాజు, రాము, వెంకటేష్, పిరికి రాము , దోలామీ అంజప్ప,బాలరాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ పోతే.. సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో, సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గత రెండు నెలల్లో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 27 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మొత్తం 27 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని, వాటి విలువ దాదాపు రూ.5 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు మంగళవారం అప్పగించారు. అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. మొత్తం 27 ఫోన్లను నూతన టెక్నాలజీ ఐటీ కోర్ నుంచి ట్రేస్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అందుకు ఐటి కోర్ ఎస్సై సునీత కానిస్టేబుల్ శ్రీనివాసులు ను ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, సీఐ లు ఎస్ఐలు, ఐటీ కోర్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.



ముగ్గురు నిందితులకు రిమాండ్

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

ముగ్గురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బు సంపాదించడం కోసం నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో, మద్దూర్ మండలంలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతం పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ముగ్గురు నిందితుల వివరాలు వెల్లడించారు. తేదీ 24.06.2024 నాడు సాయంకాలం సమయంలో కోస్గి పోలీసు వారు శివాజీ చౌరస్తా లో నాకా బందీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదముగా కనిపించగా కోస్గి పోలీసు వారిని చూసి పట్టుకొనుటకు ప్రయత్నం చేయగా పారిపోవుటకు ప్రయత్నించగా కోస్గి పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన ఎం. నరేశ్ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ముగ్గురు వ్యక్తులను పట్టుకోని వారిని కోస్గి పోలీసు స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించగా వారి పేర్లు గడ్డమీది రామకృష్ణ (24) వృత్తి డ్రైవరు, నివాసం చిన్న వార్వాల్ గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, నంచెర్ల శ్రీను (22) వృత్తి వ్యవసాయం, నివాసం చిన్న వార్వాల్ గ్రామం, గండీడ్ మండలం, గజ్జి రమేశ్/ పల్లె రమేశ్ (19) వృత్తి వ్యవసాయం, నివాసం సాలనగర్ గ్రామం, గండీడ్ మండలం ముగ్గురు కలిసి గత కొద్ది సంవత్సరాలుగా మద్యము త్రాగుటకు, జల్సాలు చేయుటకు అలవాటుపడి సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో ముగ్గురూ కలిసి చిన్న చిన్న దొంగతనాలు చేసుకుంటూ దొంగతనము చేసిన సొమ్మును అమ్ముకొని వచ్చిన డబ్బులను ముగ్గురూ సమానంగా పంచుకుంటూ మద్యం తాగుతూ, జల్సాలు చేసేవారని పోలీసుల విచారణలో తెలిపినట్టు ఎస్పీ తెలిపారు. పైన తెలిపిన ముగ్గురు కోస్గి, మద్దూర్ పోలీసు స్టేషన్‌ల పరిదిలో వారు చేసిన దొంగతనాలను కోస్గి పోలీసు వారు చేసిన విచారణలో ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 4.7 కేజీ ల వెండి ఆభరణాలు, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 1,50,500ల క్యాష్, బోర్ మోటర్లు-4, సీలింగ్ ఫ్యాన్స్: 8, వైర్ బండేల్స్:3, మేకలు , పొట్టేల్లు 9, ఒక డెల్ కంపెనీకి సంబంధించిన CPU, Samsung 32 ఇంచ్ టీవీ -1, ప్రింటర్-1 స్వాధీన పరుచుకొని నిందితులను కోర్టు ముందు హాజరు పరిచి కోర్టు ఆదేశాల మేరకు.. వారిని జైలుకు పంపించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. 9 కేసులను ఛేదించిన పోలీసులను కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్ఐ బాల వెంకటరమణ, కానిస్టేబుల్ అంజలయ్యలను ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు.









వైభవంగా పోలేరమ్మ ఉత్సవాలు



నవ తెలంగాణ - నర్వ

నర్వ మండలంలోని రాయికోడ్, లంకాల తదితర గ్రామాల్లో మంగళవారం పోలేరమ్మ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. పోలేరమ్మ ఆలయాలకు గ్రామాల భక్తులు పోటెత్తి నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాయికోడ్ గ్రామంలో ప్రతి ఏటా మాదిరి గానే ఈ సారి కూడా గ్రామంలోని మొత్తం కుటుంబాలు ఒకే సారీ బోనాలు గా బయలు దేరి ఆలయం వద్దకు చేరుకొని పూజాకార్యక్రమం నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గొల్ల కురుమ యాదవులు సైతం అమ్మవారికి గొర్రె పొట్టేళ్ళను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. లంకాల తది తర గ్రామంలో ఎప్పటి మాదిరిగానే గ్రామ ప్రజలు,గొల్ల కురుమ, యాదవ సోదరులు ఒకే సారి వెళ్లి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ చల్లగా ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి సిరులతో కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయా లవద్ద ఇబ్బందులు కలుగకుండా పెద్దలు, ప్రజా ప్రతి నిధులు, ఇతర సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గోల్లకురుమ సోదరులు,గ్రామ ప్రజలు,భక్తులు, మహిళలు,యువతీ యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా విజయలక్ష్మీ



నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండల నూతన ఎంపీడీఓగా విజయలక్ష్మి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే మండల ఎంపీవోగా నిర్వర్తించి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మద్దూర్ మండలానికి బదిలీపై వెళ్లారని ఎన్నికలు ముగిసిన సందర్భంగా మళ్లీ ఇక్కడికే విధులు నిర్వహించడానికి పై అధికారులు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన రామన్న బదిలీపై మద్దూరుకు వెళ్లారు. మండల ఎంపీడీవో జానయ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టారు, అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని త సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

మారేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి, ఎదిరేపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి గ్రామానికి చెందిన మనోహర్ తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బస్సు ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూలు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మీ గ్రామానికి బస్సు ఏర్పాటు చేస్తామని నాయకులకు హామీ ఇచ్చి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేశారు. మారేపల్లి గ్రామానికి మంగళవారం ఆర్టీసీ బస్సు రాగా నాయకులు గ్రామస్తులు బస్సుకు కొబ్బరి మట్టలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయలు కొట్టి బస్సును ప్రారంభించి స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు పెంపు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 30వ తేదీ నాటికి ముగియనున్నందున తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు దారులు తమ కార్డు వ్యాలిడిటీని పొడిగించే విధంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. దీంతో పాటు రాయితీ బస్సు పాసుల గడువు కూడా ముగియనున్నందున,అక్రిడిటేషన్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానున్నదని, బస్‌పాస్‌ల కాల పరిమితి పొడిగింపు గతంలో మాదిరిగానే tgsrtcpass. com/journalist.do? categoryRFresh లింక్‌పై క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయ డంతో పాటు ఫొటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయా లని, బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ దరఖా స్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్‌లైన్ లో ధ్రువీకరించిన తర్వాత జర్నలి స్టులకు బస్ పాస్‌లను టీజీఎస్‌ఆర్టీసీకి ఫార్వర్డ్ చేస్తుందని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ కలెక్టర్లు, సంక్షేమ శాఖ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని జిల్లాలలో గల అంగన్వాడీ కేంద్రాల పేర్లను పూర్వ పాఠశాలగా మార్చాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి కలరింగ్, పెయింటింగ్ పనులు చేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం దిశగా పిల్లలకు మంచి పౌష్టికా హారంతో పాటు యూనిఫారాలు అందజేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పేర్లను పూర్వ పాఠశాలలుగా వెంటనే మార్చాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 సంవత్స రాలు గల పిల్లలకు మంచి విద్య అందించేందుకు అంగ న్వాడీ టీచర్లకు ట్రేట్సనర్లచేశిక్షణ తరగతులు నిర్వహించాలని సూచి ంచారు. జిల్లాలోని దాదాపు 8,500 అంగన్వాడీ కేంద్ర విద్యార్థులకు యూనిఫారాలు అందించేందుకు డీ ఆర్ డీ ఓ ఆధ్వర్యంలో స్వయం సహా యక సంఘాల ద్వారా యూనిఫారాలు కుట్టించి మూడు రోజులలో అందజే యాలన్నారు. జిల్లాలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 60 శాతం సర్వే పూర్తయిం దన్నారు. జిల్లాలో వయోవృద్ధులకు అవసరమైన ఒక ఓల్డ్ ఏజ్ హోం ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే సమర్పిం చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, సీడీపీఓలు, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని..

ఎమ్మెల్సీకి వినతి



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ కొమ్మల ప్రవీణ్ రాజ్ మంగళవారం హైదరాబాదులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆసియా ఖండంలోనే అక్షరాస్యతలో వెనుకబడిన మండలంగా ఉందని పేర్కొన్నారు. ఈ మండలంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి డిగ్రీ కాలేజీ లేక పోవడంతో దిక్కుతోచే స్థితిలో ప్రైవేట్ కాలేజీలో చేరి ఆర్థి కంగా ఇబ్బందులు పడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ కాలేజీలకు ప్రతిరోజు చార్జీలు పెట్టుకొని వెళ్లి చదవలేను పరిస్థితి నెలకొన డంతో ఉన్నత చదువులకు దూరమవుతున్న పరిస్థితి దాపురించిందని పేర్కొ న్నారు. గట్టు మండలానికి డిగ్రీ కాలేజ్ లేకపోవడంతో ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు దూర ప్రాంతాలకు పంపించలేక పెళ్లిళ్లు చేసి పంపిస్తున్నట్లు తెలిపారు.గట్టు మండలానికి డిగ్రీ కాలేజీని మంజూరు చేయాలని, 17/7/ 2024న జరగబోయే డీఎస్సీ పరీక్షను నాలుగు నెలలు వాయిదా వేసి కొత్తగా క్వాలిఫై అయిన వారికి, డీఎస్సీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వారికి ప్రిపరేషన్ కావడానికి సమయం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నందువలన చదువుకోడానికి సరైన సౌకర్యాలు లేక సరైన బుక్స్ లేక గద్వాల జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగాలను సాధించుకోలేక ఘోరమైన స్థితిలో ఉన్నారని, జోగులాంబ జిల్లాలో ఉన్న ప్రతి గ్రామానికి ఒక గ్రంథాలయం, ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి అందించిన వినతిపత్రంలో కోరారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్ కేసుల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఎస్పీ తోట శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు అధికారులు తీసుకోవాల్సిన చర్యల పై , పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరా లను సీఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉమెన్ మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఛేదించాలని అన్నారు. ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఉన్నగ్రేవ్ కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులలో అన్ని కోణాల్లో పరిశోధన చేసి కేసులు పరిష్కరించాలని సూచించారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు ఛేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో సిబ్బంది గౌరవంగా మెలిగేటట్లు చూసుకోవాలని ఎస్ఐలను ఆదేశించారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే పరిణామాలపై యువతకు వివరించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వారానికి 5 గ్రామాలను ఎస్ఐలు సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని అన్నారు. అలగే సెన్సిటివ్ గ్రామాలను అధికారులు వారానికి ఒక సారి సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ పెట్రోల్ కార్స్ ద్వారా విసిబుల్ పోలిసింగ్ పెంచాలని, అధికారులు సిబ్బంది డయల్ 100 కాల్ బాగానే 5 నుంచి 10 నిమిషాలలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కమ్యూ నిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేసి ఎక్కువ మొత్తం లో స్థాపిం చుటకు అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని ఆదేశించారు.సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని, పని చెయ్యని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని ఎస్ఐలను ఆదేశించారు.ప్రాపర్టీ కేసులను వెంటనే ఛేదించాలని, మట్టి, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన అట్టి వాహనాలను సీజ్ చేయలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందిం చాలని, ఫిర్యాదులను పెండింగ్ లేకుండా చూసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీ ఎస్పీ సత్యానారాయణ, గద్వాల్ సీ. ఐ భీమ్ కుమార్, అలంపూర్ రవి బాబు, శాంతినగర్ సీ. ఐ రత్నం, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రెడ్డి,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ సెల్ ఇన్‌చార్జీ ఎస్ఐ శ్రీకాంత్, డీసీ ఆర్బీ ఎస్ఐ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల..

ఫీజులను నియంత్రించాలి

- భారత విద్యార్థి సమాఖ్య సంఘం



నవతెలంగాణ - ఉండవల్లి

ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రయివేటు పాఠశాల యజమానులు ఫీజుల దోపిడీ నియం త్రణ చట్టం తీసుకొచ్చి విద్యను కాపాడాలని కోరారు. పేద విద్యార్థుల తల్లిదం డ్రులు, ప్రైవేట్ పాఠశాలల్లో చదివించుకోలేక ఆర్థిక భారం భరించలేక ఉన్నత స్థాయికి ఎదగలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుకుంటూ పోతూ సామాన్యుల పిల్లలని చదివించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కొన్ని ప్రయివేటు విద్యా సంస్థలు అక్రమాలుగా హాస్టల్లో నిర్వహణ చేపట్టి ఫీజుల దోపిడీ చేస్తున్నట్లు విమర్శించారు. సౌకర్యాలు వసతులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయివేటు పాఠశాల నిర్వహణలో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దామోదర్ , గోవిందు , రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి..

అండగా నిలవడం అభినందనీయం

- ఎస్పీ తోట శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలవడం అభినందనీయమని ఎస్పీ తోట శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఈ సంవత్సరం మార్చి నెలలో అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డ్ అధికారి యు.చంద్ర శేఖర్ కుటుంబానికి జోగుళాంబ గద్వాల్ జిల్లా కు చెందిన తోటి హోంగార్డ్ అధికారులు తమవంతు సహాయంగా రూ.55, 000/- ఆర్థిక సహాయం ను ఎస్పీ చేతులమీదుగా ఆయన భార్య జ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 12 సంవత్సరాలుగా తమతో ఉంటూ వివిధ పోలీస్ స్టేషన్‌లలో, పోలీసు సాయుధ దళ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ విధి వక్రీకరించి అనారోగ్యం తో మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి తమ తోటి బ్యాచ్ పోలీస్ హోంగార్డ్ అధికారులు అండగా నిలిచారన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో జిల్లా కు చెందిన తోటి హోంగార్డ్ అందరూ కలిసి రూ.55వేలు జమ చేసి అట్టి నగదును ఆయన భార్య జ్యోతికి అందజేయడం హర్షణీయమన్నారు. హోంగార్డ్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది ఆర్థికంగా అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకటేష్, తోటి హోంగార్డ్ సిబ్బంది రామకృష్ణ, రాజశేఖర్, కృష్ణ, చంద్ర శేఖర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపఎల్‌డీ కళాశాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఎంఏఎల్‌డీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల అధ్యాపక బృందం రూపొందించిన MALD SPARK రీసెర్చ్ ఆర్టికల్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, అలూమ్ని చైర్మన్ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎక్కడికి వెళ్లినా గద్వాల ప్రాంతాన్ని చిన్నచూపు చూసేవారు అక్షరాలతో ఆసియా ఖండంలో చిట్ట చివరైనా గట్టు ప్రాంతం గద్వాలలో ఉందని హేళన చేసేవారని, ఎలాగైనా ఆ మచ్చ పోవాలని ఈ ప్రాంత విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. నేను కూడా ఇదే కళాశాలలో చదువుకున్నానని, విద్యార్థులు ఈ కళాశాలలో ప్రతి అణువు తెలుసు అనుకోకుండా మనకు అల్యూమినియం మ్యాక్స్ సంస్థకు కళాశాల ఎంపికైందని, దీంతో మన కళాశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఉన్నత స్థాయి విద్య వస్తుందని అన్నారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులతో ఆహ్లాదకరమైన ప్రశాంతమైన తరగతి గదిలో, ప్రాక్టికల్స్ ఫాల్స్, అన్ని రకాలుగా కళాశాలని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గద్వాల నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భవిష్యత్‌లో కూడా ఈ కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల కిందట అల్యూమినియం ద్వారా కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఎమ్మెల్యే సహకారంతో కళాశాలలో నూతన భవనం, మహిళ జూనియర్ కళాశాల కూడాను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గతంలో అల్యూమినియం మాక్‌లో కళాశాల ఎంపికైన సందర్భంలో కళాశాలను అన్ని మౌలిక సదుపాయాలతో ఏ ర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని చిన్న చిన్న లోపాల వల్ల ఏ గ్రేడ్ ను కోల్పోవడం జరిగిందని, త్వరలో ఈ కళాశాల ఏ గ్రేడ్ సాధించే విధంగా ఎమ్మెల్యే సహకారంతో అల్యూమినియం సభ్యుల పూర్వ విద్యార్థుల సహకారంతో ఏ గ్రేడ్ ను సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. గద్వాల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా పోటీ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థుల కోసం కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ప్రత్యేకంగా కోచింగ్‌ను అందించి వారికి సంబంధించిన మెటీరియల్‌ను అందించి ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే మన కళాశాల అభివృద్ధికి ఈ ప్రాతం గద్వాల విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడారంగంలో నైపుణ్య సాధించి వివిధ ప్రాంతాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ కళాశాలలో మహిళ వెయిటింగ్ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, అల్యూమినియం ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్, బీఆర్ఎస్ నాయకులు ఆలూరు రామయ్య శెట్టి కురుమన్న, గంట రమేష్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మల్దకల్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12:00 గంటల వరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్యశ్రవణ) ద్వారా అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ పరిక రాలు కలిగిన రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగంగా వానకాలం రైతు భరోసాకు సంబంధించి రైతుల నుంచి సూచనలు ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఈ సూచనలలో ముఖ్యంగా రైతులు పది ఎకరాల లోపున్న రైతులకు ఇవ్వాలని నాల, ప్రభుత్వ ఉద్యోగులకు, ఇన్కమ్ టాక్స్ చెల్లించే వారిని పరిగణలోకి తీసుకోకూడదని తెలిపారు. ప్రభుత్వాన్ని రైతు సోదరులు రైతు వేదికల ద్వారా రైతు నేస్తం ప్రోగ్రాంలో కోరారు. ఈ కార్యక్రమం మల్దకల్ రైతువేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీ ఏ ఓ గోవింద నాయక్ సార్, డీ హెచ్ఓ అక్బర్ ,ఏడీఏ సంగీత లక్ష్మి , ఏఓ రాజశేఖర్, గద్వాల్ డివిజన్ వ్యవసాయ అధికారులు , ఉద్యానవనశాఖ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతు సోదరులు వీక్షించారు .

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ - ఉండవల్లి

నాణ్యతమైన విద్యుత్ సరఫరా అందించేందుకు మరమ్మతుల పనుల నిమిత్తం బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ సయ్యద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం చౌరస్తా, మెన్నిపాడు , పుల్లూరు కల్గొట్ల గ్రామాలకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి రైతులు, విద్యుత్ వినియోదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్



నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వివో ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వీవోఏలా సమస్యల పరిష్కారానికి అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. గతంలోఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వీవోఏల సమస్యలను గాలికి వదిలేసిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలనివిజ్ఞప్తి చేశారు. వారికి కనీస వితనం

రూ.26,000 ఇవ్వాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. వీవో ఏలపై రాజకీయ నాయకులు వేధింపులను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. వారికి ఇచ్చే గౌరవ వేతనా లను వారి ఖాతాలోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక మంలో రాష్ట్ర కోశాధికారి సుమలత, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వీవోఏల జిల్లా గౌరవా ధ్యక్షులు పర్వ తాలు, నాయకులు వెంకటయ్య దేవయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.